TIMES OF VARTHA (08-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/8/2024 6:05 AM Page 1

# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ శుక్రవారం, 08 - నవంబర్ - 2024 సంపుటి : 16 సంచిక : 94 పేజీలు 08 వెల : 6/-

## నేడు సిఎం మూసీ యాత్ర

• మూసీ నది వెంట పాదయాత్ర.. • పాదయాత్ర పనులను పరిశీలించిన మంత్రులు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు యాదగిరిగుట్టకు కుటుంబ స మేతంగా రానున్నారు. ఆయన పు ట్టినరోజు సందర్భంగా యాదగిరిగుట్టలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్టకు రానున్న సిఎం రేవంత్ రెడ్డికి ఘనంగా స్వాగ తం పలికేందుకు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఏర్పాట్లను పూర్తి చేశారు. సిఎం పర్యటన విజయవంతంగా సాగేందుకు అధికార యంత్రాంగం అన్ని రకాల ఏర్పా ట్లు పూర్తి చేసింది.

### మూసీ నది వెంట పాదయాత్ర

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పర్యటన అనంతరం సిఎం రేవంత్ రెడ్డి మూసీనది పునరుజ్జీవ సంకల్ప యాత్ర చేపడతారు. జిల్లాలోని వలిగొండ మండల సంగెం గ్రామ శివారులోని భీమలింగం క త్వ నుంచి మూసీ నది వెంట పాదయాత్ర నిర్వహిస్తారు. భువనగిరి మండలం మీదుగా బొల్లెపల్లి నుంచి వలిగొండ మండలం సంగెం సమీపంలోని భీమలింగం కత్వ వద్ద చే రుకుంటారు. భీమలింగం, ధర్మారె డ్డి కాల్వల్ని సందర్శిస్తారు.అనంత రం మూసీ పరీవాహక ప్రాంత రైతులతో సమావేశం అవుతారు. ప్రభు త్వం మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో మూసీ నది వెంట సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రా ధాన్యత సంతరించుకుంది. సిఎం రేవంత్ రెడ్డి పాదయాత్ర ఏర్పాట్లను వలిగొండ మండలం సంగెం భీమలింగం కత్వ వద్ద మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అయిలయ్య, భువనగిరి ఎంఎల్ఎ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాచకొండ సిపి సుధీ ర్ బాబు, కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి కలిసి గురువారం పరిశీలించారు. యాదగిరిగుట్టలోని వైటిడిఎ గెస్ట్ హౌస్‌లో యాదాద్రి కలెక్టర్ సమీక్ష సమావేశం ని ర్వహించారు. ఆల య ఈఓ భాస్కరరావు జిల్లా అధికారులతో ఆలయ పరిసరాలను కలెక్టర్, సిఎం సెక్యూరిటీ అధికారులు

మిగతా 7లో..

## తుస్సు బాంబులు కాదు..

# ఆటం బాంబులే పేలుతాయి..



• ప్రజాధనం తిన్న వారికి చట్టంలో శిక్ష తప్పదు
• ఇందిరమ్మ రాజ్యంతోనే మార్పు సాధ్యం
• 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ
• అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నాం
• రూ.52.34 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి



టైమ్స్ ఆఫ్ వార్త-వరంగల్:

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం రాయపర్తిలో, వర్ధన్నపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ రామచంద్ర నాయక్, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి సుమారు రూ.52.34 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామం నుండి అన్నారం షరీఫ్ వరకు రూ.7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వర్ధన్నపేట మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభ వద్ద సుమారు రూ.50.84 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అందులో అమృత్ 2.0 పథకం కింద రూ.34.08 కోట్ల రూపాయల వ్యయంతో వర్ధన్నపేట మంచినీటి సరఫరా ప్రాజెక్ట్ పనులను ప్రారంభించారు. ఇల్లంద నుండి జగ్గయ్య గూడెం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులకు, చెన్నారం నుండి ఆశాలపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు, సిఎస్ఆర్ కింద వర్ధన్నపేట సిహెచ్ సి హాస్పిటల్ అభివృద్ధి పనులకు, చెన్నారం నుండి పంథిని వరకు అభివృద్ధి పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజా ధనాన్ని విదేశాలలో ఉంటున్న తమ బందువులకు, అనుచరులకు ట్రాన్సఫర్ చేసి, మెక్కిన వారికి ప్రజా క్షేత్రంలో శిక్ష పడక తప్పదని, పొంగులేటి దీపావళి బాంబులు తుస్సు బాంబులు అయ్యాయని అంటున్న వారికి త్వరలోనే తుస్సు బాంబులు, నాటు బాంబులు, లక్ష్మి బాంబులు కాదు ఆటం బాంబులే పేలుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. మార్పు కావాలని, అది ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యమని, కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని, గత పదేళ్లలో జరగని అభివృద్ధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 11 నెలల్లో చేసి చూపించామన్నారు. చెప్పిన అంశాలతో పాటు చెప్పని అనేక కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో రూ.7.19 లక్షల కోట్ల అప్పు ఉన్నను ముఖ్యమంత్రి సారథ్యంలో దృఢ సంకల్పంతో ఎలాంటి రాజకీయ స్వార్థం లేకుండా రైతునే రాజు చేయాలని సంకల్పంతో అర్హులైన రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి, 27 రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, ఇంకనూ మిగిలి ఉన్న రూ.13 వేల కోట్లు డిసెంబర్ చివరిలోగా అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని, దానికి తోడుగా అర్హులైన మరో రెండు మూడు వందల మంది రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. రైతు బంధును కూడా ప్రభుత్వం త్వరలోనే అర్హులకు అందజేస్తుందని మంత్రి తెలిపారు. గడిచిన 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో లక్ష 52 వేల ఇల్లు మంజూరు కాగా,

మిగతా 7లో..

# జైలు కెళ్లడానికి నేనైతే రెడీ



• రూ.55 కోట్లు చెల్లించాం
• ఫార్ములా-ఈ రేసుపై సీబీఐ విచారణ ఎందుకు?
• కక్షతో అరెస్టు చేయిస్తే జైల్లో ఉండొస్తా..తర్వాత పాదయాత్ర చేస్తా
• మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి సీబీఐని పంపే దమ్ము రేవంత్‌రెడ్డికుందా?: కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఫార్ములా-ఈ రేసుతో తెలంగాణకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందనీ, దాని ప్రయోజనం తెలియక తమపై కక్షతో రేవంత్‌రెడ్డి దాన్ని రద్దు చేశారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్) అన్నారు. ఫార్ములా-ఈ రేసు 2024 కోసం బరాబర్ ప్రభుత్వ ఖజానా నుంచే రూ.55 కోట్లను నిర్వాహకులకు చెల్లించాలనీ, అవినీతే లేనిదానిపై సీబీఐ విచారణ ఎందుకని అన్నారు. ఈ విషయంలో అర్వింద్‌కుమార్ తప్పిదం ఏమీ లేదని స్పష్టం చేశారు. దమ్ముంటే సుంకిశాల గోడ కూలిన విషయంలో మేఘా కృష్ణారెడ్డి ఇంటిపైకి సీబీఐని పంపే దమ్ము సీఎం రేవంత్‌రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. కక్షతో తనను అరెస్టు చేయిస్తే రెండు నెలలు జైల్లో ఉండి యోగా చేసుకుని వస్తాననీ, పునరుత్తేజంతో స్లిమ్ముగా తయారై రాష్ట్రంలో పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మోటార్ రేసింగ్‌ల గురించి సీఎం రేవంత్‌రెడ్డికి తెలియనట్టుందంటూ ఫార్ములా-1, ఫార్ములా-4, ఫార్ములా-ఈ రేసుల గురించి వివరించారు. గతంలో చంద్రబాబు జీనోమ్ వ్యాలీ పెడితే ఇప్పుడు దాని ఫలితాలు వస్తున్నాయనీ, ప్రపంచంలో మూడింట ఒకవంతు వ్యాక్సిన్‌లు ఇక్కడి నుంచే సరఫరా అవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా మార్చాలనే సదుద్దేశంతోనే ఫార్ములా-ఈను ఇక్కడ నిర్వహించామని తెలిపారు. ఆ రేసు తర్వాత ఈవీ పాలసీ తీసుకొచ్చామనీ, తద్వారా 16,331 కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో కీలకంగా ఉ న్న చైనాకు చెందిన బీవైడీ సంస్థ ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందనీ, కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో వెనక్కి తగ్గిందని చెప్పారు. ఫార్ములా-ఈ నిర్వహణ వల్ల ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందిగానీ తనకు పెద్దగా ఏం మిగలలేదని స్పాన్సర్‌గా వ్యవహరించిన ఏస్‌అర్బన్ పక్కకు తప్పుకుందని తెలిపారు. మరి అలాంటప్పుడు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. 24 రేసు నుంచి ఆ సంస్థ తప్పుకుంటే మరో స్పాన్సర్‌ను తర్వాత వెతుక్కోవచ్చుగానీ, ముందు నిర్వాహకులకు రూ.55 కోట్లు కట్టాలని హెచ్ఎండీఏ నిర్ణయించిందని తెలిపారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ఆ రేసును రద్దు చేశారని విమర్శించారు. దీనివల్ల రేసు నిర్వహించకుండానే ఆ కంపెనీకి అప్పనంగా రూ.55 కోట్లు పోయాయని తెలిపారు. ఆ రేసు రద్దు వల్ల తెలంగాణకు, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజికి నష్టం జరిగిందనీ, ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపైనా, మున్సిపల్ శాఖపైనా కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ రేసును చేపట్టలేనివారు 2036 ఒలింపిక్స్ గేమ్స్‌ను హైదరాబాద్‌లో ఎలా నిర్వహిస్తారని విమర్శించారు. వాటిని నిర్వహించాలంటే రూ.3 లక్షల కోట్ల దాకా అవసరమనీ, ఆ స్థాయిలో అంతర్జాతీయ ఈవెంట్ నిర్వహించే దమ్ము రేవంత్‌రెడ్డికి ఉందా? అని ప్రశ్నించారు. హైడ్రా బ్లాక్‌మెయిల్ దందా అని విమర్శించారు. హైడ్రా, ఫార్మాసిటీ రద్దు, పేదల ఇండ్లను కూల్చడం వంటి ఘటనలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదనీ, అందుకే పెట్టుబడులు సరిగా రావడం లేదని చెప్పారు. సీఎం ఇలా దివాళాకోరు చేష్టలు చేస్తుంటే, ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతుంటే అప్పులెలా పుడతాయి? అని ప్రశ్నించారు.

## కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు దివాలా

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఆర్థికంగా దివాలా తీశాయని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి తెలిపారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఆయా రాష్ట్రాల ప్రజలకు చుక్కలు చూపిస్తోందని విమర్శించారు. తెలంగాణలో ఏడాది తిరక్కుండానే రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. బీఆర్ఎస్ సర్కారు దోపిడీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు కాంగ్రెసకు పట్టం కట్టబెడితే ఏ ఒక్క గ్యారెంటీని నిల బెట్టుకోలేక చతికిలబడిందని దుయ్యబట్టారు. పొయ్యి మీద నుంచి పెనంపై పడ్డట్టు తెలంగాణ ప్రజల పరిస్థి తి ఉందన్నారు. బీజేపీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా గురువారం నిర్వహించిన వర్క్‌షాపలో కిషన్‌రెడ్డి ప్రసంగించారు. జమ్మూకశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ పలు రాష్ట్రాల్లో కొడుకు, అల్లుడు, బిడ్డ అంటూ కుటుంబపార్టీల రాజకీయాలు కొనసాగుతున్నాయని.. దీనికి బీజేపీ పూర్తి వ్యతిరేకమని.. ఇందుకు బీజేపీ శ్రేణులు గర్వపడాలన్నారు. తెలంగాణలో కేసీఆర్ హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే.. కాంగ్రె స్ హయాంలో ఏ భూములను తాకట్టు పెట్టి అప్పు తీసుకోవాలని చూస్తున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.




### ధాన్యం కొనుగోళ్లకు కేంద్రం పూర్తి సహకారం

రాష్ట్రంలో 31 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయిం దన్నారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి చివరి గింజ వరకూ కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఎన్నివేల కోట్లయినా ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉంటే ఇక్కడి ప్రభుత్వం మధ్యవర్తులు, మిల్లర్లు, దళారీలతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్న పరిస్థితి ఉందని ఆరోపించారు. ప్రభుత్వం ఎందుకింత బాధ్యతారాహితంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయే తప్ప పనులు మాత్రం కనిపించవని ఎద్దేవా చేశారు. ఇదే సందర్భంగా.. మీడియాతో చిట్‌చాట్‌లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణాలో భవిష్యత్తు బీజేపీదేనని స్పష్టం చేశారు.

## మల్లన్నసాగర్ నీటి తరలింపుపై త్వరలో టెండర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీనదిని ప్రక్షాళన చేసి నగర ప్రజలకు మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే మూసీ సుందరీకరణ పేరు తో సర్వేలు నిర్వహించిన ప్రభుత్వం, తాజా గా మూసీ ప్రక్షాళనపై దృష్టి సారించింది. ఈ క్రమంలో మల్లన్నసాగర్ నుంచి నీటిని తరలించేందుకు పురపాలక శాఖ అనుమతి ఇచ్చింది. దీనికి సంబంధించిన మొత్తం రూ. 5, 560 కోట్లతో టెండర్ నోటీసులు త్వరలో విడుదల కానున్నాయి. ఇందులో భాగంగా హి మాయత్ సాగర్, గండిపేటలోని ఉస్మాన్ సాగర్ వద్ద ప్రభుత్వం నీటి శు



ద్ధీకరణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-11-2024


## బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం



### వడ్డీ వ్యాపారుల తీరుపై ఆర్యవైశ్య నాయకుల గుస్సా

### ఆత్మహత్య ఘటనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న రోషన్ పై పార్టీ సస్పెన్షన్ వేటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వడ్డీ వ్యాపారుల ఒత్తిడి వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆర్యవైశ్య సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. అధిక వడ్డీ వసూలు చేయడమే కాకుండా ఆపై దౌర్జన్యం చేసి భయభ్రాంతులకు గురిచేసి ఆడబిడ్డలతో దుర్భాషలాడి తండ్రీ కూతుర్ల మృతికి కారకులైన వడ్డీ వ్యాపారులను వెంటనే శిక్షించాలని ఆర్యవైశ్య నాయకులు డిమాండ్ చేశారు. ఆర్యవైశ్యుల జోలికి వస్తే ఊరుకోం ఖబర్దార్ అని హెచ్చరించారు. వడ్డీ వ్యాపారి వేధింపులు తాళలేక తీవ్ర మనస్థాపానికి గురై ఓ కుటుంబం బాసర గోదావరి నదిలో దూకగా తండ్రి, కూతుర్లు బలైన విషయం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఆ దంపతులు కూతురుతో సహా నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వెంటనే స్థానికులు గమనించి అనురాధను కాపాడగా తండ్రీ కూతుర్లు మృత్యు ఒడిలోకి చేరారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించింది. తమకు జరిగిన అన్యాయాన్ని అనురాధ పోలీసులకు తెలిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తీసుకున్న అప్పు చెల్లించడానికి వారం సమయం ఇవ్వమని బతిమాలుకున్నా వడ్డీ వ్యాపారి భయభ్రాంతులకు గురిచేసి కూతురు, తల్లితో అసభ్యకరంగా మాట్లాడినట్టు అనురాధ పోలీసులతో వాపోయింది. గురువారం నిజామాబాద్ నగరంలోని నాల్కల్ రోడ్డు ప్రాంతంలో ఉప్పలంచ వేణు కుటుంబానికి మేము అండగా ఉంటాం అంటూ వారి నివాసం వద్ద ఆర్యవైశ్య నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పలంచ వేణు కుటుంబం సామాన్య కుటుంబమని తెలిపారు. చిరు వ్యాపారం చేస్తూ జీవనం గడుపుతున్న ఆ కుటుంబంపై వడ్డీ వ్యాపారి కాలనాగులా కాటేయడంపై మండిపడ్డారు. తీసుకున్న అప్పు చెల్లించడానికి వారం రోజుల సమయం గడువు ఇవ్వాలని కోరినప్పటికి మనోత్వాన్ని మరిచిన వడ్డీ వ్యాపారులు ఆ కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేశారని ఆరోపించారు. తండ్రి కూతుళ్ళ మృతిపై పోలీస్ శాఖ వెంటనే పూర్తి విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించే వరకు తమ పోరాటం ఆగదని ఆర్యవైశ్య సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని తండ్రి, కూతుర్ల ఆత్మహత్య ఘటనపై ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ జనతా పార్టీ కంటేశ్వర్ మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న రోషన్ ను బిజెపి పార్టీ సస్పెన్షన్ చేసినట్లు గురువారం జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి ప్రకటనలో తెలిపారు.

## డీ ఈ ఓ ను కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన పార్శి అశోక్ ను తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నిజామాబాద్ పక్షాన కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాజు జిల్లా గౌరవ అధ్యక్షుడు అశ్రాఫ్ అలీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సిఆర్పిల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబదాసరావు, కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పవిత్రన్, జిల్లా కోశాధికారి ప్రసాద్, యూసుఫ్ అలీ, బాబు, సునీత, పుష్పలత, గంగాధర్, ఎబ్బెజర్ కలిశారు.

## ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ శరత్‌కు స్వాగతం పలికిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ కు నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఘనంగా స్వాగతం పలికారు. నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు వచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో కలిసి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

## జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన చెకుముకి సైన్స్ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు 2024 లో భాగంగా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పాఠశాల స్థాయి పరీక్షలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన 8, 9, 10 విద్యార్థులను ఈనెల 21వ తేదీన మండల స్థాయి పోటీల్లో వీరికి మళ్ళీ మండల స్థాయి పరీక్ష నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ పరీక్షలో భాగంగా నిజామాబాద్ నగరంలో ఉన్న బోర్గాం (పి) స్కూలు ను, ఎస్.ఎస్.ఆర్ డిస్కవరీ స్కూలు ను సందర్శించిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు చెలిమల రాజేశ్వర్, జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర సెక్రటరీ చెలిమల పద్మ, గౌరవ అధ్యక్షుడు, ధ్యక్షుడు బాసరాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ కోసం విరివిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ కలెక్టర్ తో కలిసి చంద్రాయణపల్లి కొనుగోలు కేంద్రం తనిఖీ

### ఇంటింటి సర్వే, ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఆరుగాలం శ్రమించి పంట సాగు చేసిన రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం విరివిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఏ. శరత్ తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి గురువారం ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రత్యేక అధికారి శరత్ తనిఖీ చేశారు. రైతులను పలుకరించి, ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా, ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులు రోజుల తరబడి వేచిచూడాల్సి పరిస్థితి ఉత్పన్నం కాకుండా, ధాన్యం తూకం జరిపించాలని అధికారులకు సూచించారు. సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. సన్నరకం, దొడ్డురకం ధాన్యానికి సంబంధించి ఈసారి వేర్వేరుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ అందించనున్న దృష్ట్యా దొడ్డు రకం, సన్నరకం ధాన్యం కలిసిపోకుండా చూడాలని, కొనుగోళ్ల వివరాలను కూడా వేర్వేరుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేయాలని అన్నారు. ట్యాబ్ ఎంట్రీ సకాలంలో పూర్తయితేనే, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయన్నారు. సంబంధిత అధికారులు అనునిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ధాన్యం కొనుగోళ్ల తీరుతెన్నులను నిశితంగా పర్యవేక్షణ జరపాలన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు వీలుగా అవసరమైన ప్రాంతాలలో గోడౌన్లను గుర్తించాలని అన్నారు. ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.

### 433772 ఎకరాల సాగులో అత్యధికంగా



### 3.71 లక్షల ఎకరాల్లో సన్నధాన్యం సాగు..కలెక్టర్

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 433772 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయగా, అందులో అత్యధికంగా 3.71 లక్షల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని ప్రత్యేక అధికారికి వివరించారు. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని, ఇందులో 80 శాతానికి పైగా సన్న ధాన్యం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతుల నుంచి సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా 673 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. వీటిలో సన్న ధాన్యం సేకరణ కోసం 439 కేంద్రాలను, దొడ్డురకం ధాన్యం కొనుగోళ్ల కోసం 234 కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచామని అన్నారు. ప్రస్తుతం 370 కేంద్రాలలో రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. బోధన్, బాన్సువాడ ఏరియాలలో మరో మూడు వారాల వరకు ధాన్యం కొనుగోళు కొనసాగనుండగా, బాల్కొండ తదితర ప్రాంతాలలో పంట దిగుబడులు కొంత ఆలస్యంగా వచ్చినందున డిసెంబర్ 15 వరకు కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచాల్సి వస్తుందని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో మేఘనకు ప్రథమ స్థానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం



తెలంగాణ సారస్వత పరిషత్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన వచన కవితా రచన పోటీల్లో సిర్పూర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని ఎం. మేఘన రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని అందుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మేఘనను సత్కరించారు. ఈనెల 15న హైదరాబాదులోని తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన వేదిక మీద జరిగే కార్యక్రమంలో, ప్రముఖ సాహితీవేత్తల చేతుల మీదుగా మేఘనకు బహుమతిని అందించనున్నారు. ఈ బహుమతికి నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం తెలంగాణ సారస్వత పరిషత్ నిర్వాహకులు అందించనున్నారు. విద్యార్థులను కవితా రచనలు ప్రోత్సహిస్తూ మునుముందుకు తీసుకెళ్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేష్ రావు ను ప్రధానోపాధ్యాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, వందన, అక్బర్ బాషా, గాయత్రి, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, డాక్టర్ కాసర్ల పాల్గొన్నారు.

## అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

### సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భూమి కోసం భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం, కార్మిక వర్గ హక్కుల కోసం, సామ్యవాద స్థాపన లక్ష్యంతో పోరాడి అసువులు బాసిన అమర వీరుల సంస్మరణ సభ సిపిఐ (ఎమ్మెల్) మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రామిక భవన్, కోటగల్లిలో జరిగింది. ఈ సభకు పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న అధ్యక్షత వహించారు. ముందుగా అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు ఉద్యమం త్యాగాలతో పునీతమైందన్నారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటంలో, గోదావరి లోయ పోరాటంలో పీడిత ప్రజల విముక్తి కోసం ఎంతోమంది పోరాట యోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ముఖ్యంగా ప్రజాపంథా కోసం జీవితాలను త్యాగంచేసి పోరాడిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్, డివి కృష్ణ, పోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య, దొరన్న, లింగన్న, ఎల్లన్న, సావలం సాయిలన్న, జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వేములపల్లి కిరణ్ కుమార్ లాంటి వారు ఎందరో అమరులయ్యారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజలను వర్గ పోరాటాలలోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మన దేశం పెట్టుబడిదారీ దేశంగా మారిందన్నారు. ప్రజా ఉద్యమాల మీద, ప్రజాస్వామిక హక్కుల మీద రాజ్యం దాడి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఫాసిస్టు రూపం తీసుకున్నదన్నారు. మతాన్ని రెచ్చగొట్టి ఉన్మాదాన్ని చిమ్ముతున్నదన్నారు. మోడీ ప్రభుత్వ నియంతృత్వ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి, పోరాటాల వైపు పయనింప చేయాలన్నారు. అదే అమరవీరులకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి సాయన్న, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, సి ఎల్ సి జిల్లా కార్యదర్శి ఆల్గోట్ రవీందర్, మాస్ లైన్ జిల్లా నాయకులు డి. కిషన్, బి. మురళి, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సంధ్యారాణి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి గణేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు నారాయణ, లలిత, లక్ష్మి, సాయిబాబా, సుమలత, అమూల్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

### ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత

### మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి





నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, మంచిర్యాల ఏసిపి ఏ భాస్కర్ ఐపీఎస్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాల మేరకు గురువారం పట్టణ మున్సిపల్ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. సైబర్ నేరాలు, బాల కార్మిక వ్యవస్థ, ఫోక్సో కేసుల నమోదు, శిక్షలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన, రవాణా చేసిన తమకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈసందర్భంగా సరైన ధృవపత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ను గుర్తించి, వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు, పట్టణ ఏఎస్ఐ నూనె శ్రీనివాస్, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/8/2024 6:05 AM Page 3



# సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు

**ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నిరాశ మిగిలింది**

**ఐద్వా జిల్లా కార్యదర్శి బెజగం సుజాత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ఐద్వా ఆధ్వర్యంలో సర్వే నిర్వహించినట్లు జిల్లా కార్యదర్శి బెజగం సుజాత తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతు ఫస్ట్ ఫ్లోర్ డెలివరీ వార్డులో స్టూళ్లు, రేకులు లేవని, సెకండ్ ఫ్లోర్ లో బెడ్స్ విరిగిపోయి ఉన్నాయని, జనరల్ వార్డులో బాత్రూంలో వాటర్ రావట్లేదు బెడ్స్ విరిగిపోయి ఉన్నాయన్నారు. దేవిధంగా మూడవ అంతస్తులో బెడ్స్ తక్కువగా ఉన్నాయని, ఫ్లోర్ పగిలిపోయి ఉందని ప్రభుత్వాసుపత్రిలో 1 నుంచి 7 వరకు ఏ ఫ్లోర్ లో కూడా స్టూళ్లు, ర్యకులు లేవన్నారు. అంతేకాకుండా లిఫ్ట్ లు నాలుగు ఉన్నప్పటికీ రెండు లిఫ్టులే పనిచేస్తున్నయాన్నారు. ప్రతి వార్డ్ లో కూడా సింకులు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో వాటర్ సప్లై లేదబీ, క్యాజువల్ గా వచ్చి చూపెట్టుకొని వెళ్లే పేషెంట్స్ కి స్కానింగ్ తీయాల్సి వస్తే డాక్టర్ స్కానింగ్ తీసే అంతవరకు మెడిసిన్ రాయను అని డాక్టర్ చెప్తున్నారన్నారు. స్కానింగ్ సెంటర్ లో ఉన్న సిబ్బంది రెండు రోజుల తర్వాత, మూడు రోజుల తర్వాత రావాలని, ఇప్పుడు మేము తీయమని వెనక్కి పంపిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. అవసరమైన మందులు అందుబాటులో లేకపోగా మెడిసిన్ మరి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే మెడిసిన్ అంతా ఎక్కడికి వెళ్తుందో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యపై డిఎంహెచ్ఓ ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ కటారి లావణ్య, చౌదర్పల్లి వనజ, నగర నాయకురాలు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలను మోసం చేసిన బొప్పిడి అనుసూజ రెడ్డిపై చర్య తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని గాజులపేట్ ప్రాంతానికి చెందిన బొపిడి అన్సుజా రెడ్డి సిపిఎం పార్టీ మహిళా సంఘానికి చెందిన నాయకురాలిగా చలామణి అవుతూ 16 డ్వాక్రా గ్రూపులను 200 మంది డ్వాక్రా మహిళలను మోసం చేసిన ఘటనపై విచారణ చేపట్టాలని ఫిర్యాదు చేస్తూ నవయుగబాట సమైక్య ఆధ్వర్యంలో మెప్మా పీడీ రాజేందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమైక్య అధ్యక్షురాలు అంతనీ విజయం మాట్లాడుతూ అమాయకులైన మహిళలపై బ్యాంకులో లోను తీసుకొని సగం డబ్బు వాళ్లకు ఇచ్చి సంఘం డబ్బు తన వద్ద ఉంచుకొని, తిరిగి మొత్తం డబ్బులు వడ్డీతో చెల్లించాలని చెల్లించాలని, అనేక మందిని మోసం చేస్తున్నది, 16 స్వయం సహాయక సంఘాలను మేప్మా కు సంబంధం లేకుండా 10 సంవత్సరాలుగా కొనసాగిస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించారని అన్నారు. ఎదిరించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తానని బెదిరింపులకు గురిచేస్తూ వడ్డీ వ్యాపారాలను కొనసాగిస్తుందని, లైసెన్సు లేకుండా చిట్టీలు నిర్వహిస్తూ చక్రవడ్డీలను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మహిళలకు చెల్లించాల్సిన పొదుపు డబ్బులను కూడా తమ సొంత ప్రయోజనాలకు ఉపయోగించుకొని ఏ ఒక్కరికి డబ్బులు ఇవ్వలేదని, ఈ ఘటనపై సమగ్రమైన విచారణ చేపట్టి డ్వాక్రా మహిళలను మోసం చేస్తున్న బొప్పిడి అణసుజా రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రమాబాయి, సవిత, 50 మంది డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ధర్పల్లి మండల స్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ధర్పల్లి మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలలో భాగంగా ధర్పల్లి మండల స్థాయి క్రీడా పోటీలను ఆ మండలంలోని దుబ్బాక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించనున్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజు ఈ మండల స్థాయి క్రీడ పోటీలకు నిర్వహణ కార్యదర్శిగా వ్యవహరించ నున్నారు. ఇందులో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో క్రీడాంశాలలో అండర్ 14, 17 వయోపరిమితులలో బాల బాలికలకు వేర్వేరుగా పోటీలు నిర్వహించనున్నారు. టోర్నమెంట్ నిర్వహణలో నిర్వహించే క్రీడాంశానికి సంబంధించి ప్రణాళిక ప్రకారం 3 కబడ్డీ కోర్టులు, 2 వాలీబాల్ కోర్టులు, 2 ఖో ఖో కోర్టులను వేయనున్నట్లు నిర్వహణ కార్యదర్శి, ఫిజికల్ డైరెక్టర్ రాజు తెలిపారు. ఈనెల 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ ఏర్పాట్ల కోసం నిర్వహణ కమిటీ సభ్యులు ఫిజికల్ డైరెక్టర్లు బీ. మల్లేష్ గౌడ్, ఎం. గంగ మోహన్, వెంకట్ రాజిరెడ్డి, సైరా సత్యం, ధరంపురి సత్యనారాయణ, ఉత్తనూర్ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి నిర్వహణ కార్యదర్శి రాజు ఏర్పాట్లను ప్రారంభించారు.

# నిర్ణీత గడువు లోపు ఇంటింటి సర్వేను పూర్తి చేయాలి





**తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత కాలవ్యవధిలోపే సమన్వయంతో పని చేయాలి**

**సగటున 15 ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలు సేకరించాలి**

**అధికారుల సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారి డాక్టర్ శరత్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత గడువు లోపు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ సూచించారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన జిల్లా అధికారులతో సమావేశమై ఇంటింటి సర్వే ప్రగతిని సమీక్షించారు. ప్రతి నివాస గృహాన్ని ఎన్యూమరేటర్లు సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తిస్థాయిలో పక్కాగా కుటుంబ వివరాలు సేకరించేలా చూడాలన్నారు. సర్వే ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, తప్పిదాలకు తావు లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోపే సర్వే పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని హితవు పలికారు. ఒక్కో ఎన్యూమరేటర్ ప్రతిరోజూ సగటున 15 ఇళ్లను సందర్శించి సర్వే ద్వారా వివరాలను సేకరించేలా చూడాలన్నారు. ఇంటింటి సర్వే, ఆన్లైన్ లో వివరాల నమోదు ప్రక్రియలను ఏకకాలంలో సమాంతరంగా చేపట్టాలని అన్నారు.

**వివరాల సేకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము.. కలెక్టర్**

ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ., హౌజ్ లిస్టింగ్ ప్రక్రియ కొనసాగుతోందని, ఈ నెల 9 నుంచి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ కోసం అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేశామని, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లను అన్నివిధాలుగా సన్నద్ధం చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా నివాస గృహాల సంఖ్యకు అనుగుణంగా 3247 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి, అంతే సంఖ్యలో ఎన్యూమరేటర్లను నియమించామని, పర్యవేక్షణ కోసం 356 మంది సూపర్వైజర్లను నియమించామని వివరించారు. నిర్దిష్ట గడువులోపు సర్వే ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రత్యేక అధికారి వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం రాజేశ్వర్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగూరావు తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు గడువును పొడిగించాలి

**ఎన్నికల కమిషన్‌ను కోరిన అశోక్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ నమోదు గడువును పొడిగించాలని రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ కమిషన్ ను తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం చైర్మన్ అబ్బగోని అశోక్ గౌడ్ కోరారు. తెలంగాణలో జరుగుతున్న అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అనుకున్నంతగా ఓటు నమోదు కాకపోవడంతో మరింత గడువును పొడిగించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి పట్టభద్రుల ఓటర్లకు మరింత అవగాహన కల్పించి ఓటర్ల నమోదు కార్యక్రమం చేపట్టాలన్నారు.దాదాపు పది లక్షల పైగా పట్టభద్రుల ఓటర్లు ఉన్నప్పటికీ కేవలం రెండు లక్షల మంది పట్టభద్రులు ఎన్రోల్ చేసుకోలేదని అన్నారు. కనీసం 50% కూడా ఓటర్లు నమోదు చేసుకోలేదని, నాలుగు నుంచి ఐదు లక్షల వరకు ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని చేయించాలని, దీని కోసం ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ గడువును పొడిగించాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ను కోరినట్లు అశోక్ గౌడ్ తెలిపారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా ప్రీమియర్ లీగ్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఆర్మూర్ పట్టణం లోని నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రజని కుమారి తెలిపారు. ఈ ప్రీమియర్ లీగ్ లో భాగంగా విద్యార్థులందరికి వివిధ రకరకాల క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల జిఎం గోపాలరెడ్డి, ఎమ్ ఈ ఓ రాజ గంగారాం, ఏజీఎం శివాజీ పాటిల్ పాల్గొని నారాయణ విద్యాసంస్థలు చదువులో మాత్రమే కాకుండా అన్ని రంగాలలో ముందుంటాయని తెలిపారు. విద్యార్థుల శారీరక ఎదుగుదలకు క్రీడలు అవసరమని వారు సూచించారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాఠశాల ఆర్డినేటర్స్ నరేష్, ఆజిమ, కల్పన, పాఠశాల డీన్ సందీప్, శైలజ, స్రవంతి, పాఠశాల ఏవో నవీన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు సుమన్‌కు వివిధ సంఘాల సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నాశెట్టి సుమన్ కుమార్ ను వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు సుమన్ కుమార్ ఇటీవల కోఆప్షన్ పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఎన్జీవోస్ కేంద్ర బాధ్యుడు గైని గంగారం తో పాటు టీఎన్జీవోస్ నాయకులు పోల శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెనిగల్ల సురేష్, పెంట జలంధర్, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు, మహిళ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొని శాలువాత సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతగా సుమన్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తన నాయకత్వాన్ని బలపరిచే విధంగా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉండాలని సుమన్ కోరారు. అందరూ సంఘటితమై ఏకతాటి పైకి వస్తేనే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని చెప్పారు. ఐక్యతతోనే అన్ని సాధించుకోగలుగుతామని, అందరి సమన్వయం సహకారం ఎల్లవేళలా ఉండాలని కోరారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేందర్‌ను సన్మానించిన బార్ అసోసియేషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన న్యాయవాది నరేందర్ ను నిజామాబాద్ బార్ అససియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ జూనియర్ న్యాయవాదిగా ఉన్న నరేందర్ భవిష్యత్తులో అనేక పదవులు అధిరోహించి ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ గౌడ్ తో పాటు సీనియర్ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్, న్యాయవాది పిల్లి శ్రీకాంత్, నారాయణ దాసు, పరుచూరి శ్రీధర్, నారాయణ, పులి జైపాల్, ఆర్ ఎస్ ఎల్ గౌడ్, కేశవులు, సుదర్శన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (08-11-2024)MAD_times of varha main (13-2).qxd 11/8/2024 6:05 AM Page 4



## డిఈఓ అశోక్‌కు అభినందనలు తెలిపిన బిసిటియు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యా విభాగం

జిల్లా విద్యాశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ ను బిసి ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ మన జిల్లావాసి మనకు డిఈవో గా రావడం అభినందనీయమని, కుల గణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, పదో తరగతి ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపడానికి ఉపాధ్యాయులు కష్ట పడతారని డిఈవో అశోక్ కు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రవికుమార్, అసోసియేటడ్ అధ్యక్షుడు ఎ. మోహన్, గౌరవ అధ్యక్షుడు కొట్టూరు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జె. శ్రీనివాస్, యు. విజయ్ కుమార్, రామకృష్ణ, రాష్ట్ర నాయకులు రమణస్వామి, కె. బాబు, లింబయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓను కలిసిన ఏఐటీయూసీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కు ఏఐటియుసి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై. ఓమయ్య, ప్రధాన కార్యదర్శి టి. చక్రపాణిల ఆధ్వర్యంలో నూతనంగా నిజామాబాద్ జిల్లాకు విచ్చేసిన డీఈవో అశోక్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై చర్చించి ప్రధానంగా ప్రభుత్వం ఈ మధ్యకాలంలో వంటపాత్రలకై విడుదల చేసిన బిల్లును విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూళ్లకు కేటాయింపులు జరపాలని, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇవ్వాలని, కొత్త మెనూ చార్జీలు వచ్చేంతవరకు కార్మికులపై మెనూ ప్రకారం భోజనం చెల్లించడానికి ఒత్తిడి చేయొద్దని డీఈవో దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. పై సమస్యలపై డీఈవో అశోక్ సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

## జేసిఐ ఇండియా జోన్ కోఆర్డినేటర్‌గా జిలకర నయన్

**చతుర్వేది, గోవింద్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన జీలకర్ర నయన్ కు జేసిఐ ఇండియా జోన్ 12లో 2025 సంవత్సరానికి కోఆర్డినేటర్ గా స్థానం లభించింది. ఇటీవల హైదరాబాద్ లో జెసిఐ ఇండియా జోన్ 12, 2025 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఏర్పాటు జరిగింది. ఇందులో జెసిఐ ఇండోర్ ఇందుర్ కు చెందిన పూర్వ అధ్యక్షుడు జీలకార్ నయన్ కు జేసీఐ వారోత్సవాల, గ్రీటింగ్స్ కోఆర్డినేటర్ గా స్థానం లభించింది. 2024 లో ఉత్తమ జె సి ఐ వారోత్సవాల కోఆర్డినేటర్ గా ప్రతిభ కనబరిచినందుకు గాను 2025 జోన్ అధ్యక్షుడు చతుర్వేది వుటుకూరు, 2024 జోన్ అధ్యక్షుడు గోవింద్ కంకాని.. నయన్ కు వారోత్సవాల, గ్రీటింగ్స్ కోఆర్డినేటర్ గా స్థానం కలిపించి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్ రుమల్ల, పూర్వ జాతీయ అధ్యక్షుడు శిరీష్ దండు, 2025 ఎన్నికైన జోన్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, దిలీప్, సంకేత్, కార్యదర్శి జయంత్ శెట్టి, నూతన కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే1ఏ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, విషపురుగులకు నిలయంగా మారిందని, వెంటనే పిచ్చి మొక్కలను తొలగించాలని ధర్మ సమాజం పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు నందిపేట రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు నకు వినతిపత్రం అందజేశారు. రాజు మాట్లాడుతూ, పాఠశాల ఆవరణలో తరచు పాములు సంచరిస్తున్నాయని, దీంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తా చెదారని తొలగించి, పారిశుద్ధ్యం మెరుగు పరిచి, విద్యార్థుల భయాందోళనలు తొలగిం చాల ని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నాయకులు కల్లూరి క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను అందించాలి

**పెండింగ్లో ఉన్న ఇరిగేషన్, పంచాయతీరాజ్, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి**

**జిల్లాలో ఇంటిగ్రేటెడ్ హై స్కూల్స్, రెండు పడకల గదుల నిర్మాణం, కోసం ప్రతిపాదనలు పంపాలి**

**అధికారులు అంకితభావంతో పని చేయాలి**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. దంతాలపల్లి మండలం కేంద్రంలోని సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని, పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులు,ను వెంటనే పూర్తి చేయాలని సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, మహబూబాబాద్ జనగామ జిల్లా పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకి స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూ ఆక్రమణాలను గుర్తించి సంబంధిత వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెండు పడకల గదుల నిర్మాణం ఎన్ని సిద్ధంగా ఉన్నాయో గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, మిగతా అవసరమైన రెండు పడకల గదులకు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. అధికారులు విధులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అందించే సేవలపై స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు సూచనల మేరకు విధులు నిర్వహించాలని, మంత్రి అధికారులకు సూచించారు. ప్రజలకు విద్యుత్, త్రాగునీరు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత అధిక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## మాల మాదిగ ఉపకులాల మేధావులు శాస్త్రీయంగా ఆలోచించాలి

**బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఎస్సీ వర్గీకరణ అంశంపై మాదిగ, మాల వాటి ఉప కులాల మేధావులు శాస్త్రీయంగా ఆలోచించాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ అన్నారు. భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పొందుపర్చిన విధంగా సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం దృక్పథంతో మాదిగ, మాలల తోపాటు వాటి ఉప కులాల మేధావులు, విద్యావంతులు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాస్త్రీయంగా ఆలోచించాలని దండి వెంకట్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎస్ క్యాస్ట్ ఫెడరేషన్ నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగాన్ని ఆధిపత్య కులాల యాజమాన్యంలోని పెట్టుబడిదారులకు కారు చౌకగా దోచి పెడుతున్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలు అగ్రకులపేదలైన బహుజన ప్రజలు రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఓటు చైతన్యంతో ఉద్యమించాల్సిన చారిత్రక నేపథ్యం ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ అంశంపై శాస్త్రీయంగా ఆలోచించాలని సూచించారు. తెలంగాణ సమాజంలో ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు అగ్రకుల పేదలైన బహుజన ప్రజలు 93% ఉన్నారని, తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యంగా ఉంటే బహుజనులే శాశ్వత పాలకులుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, అన్నాభావు సాఠే, మాదిగ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగాధర్ గాయక్వాడ్, బిఎల్ టీయూ నగర ప్రధాన కార్యదర్శి జి. గంగా శంకర్, బహుజన శ్రామిక మహిళా సంఘం కన్వీనర్ ఆశా బాయి పాల్గొన్నారు. అనంతరం ఎస్సీ క్యాస్ట్ ఫెడరేషన్ నూతన కమిటిని ఎన్నుకున్నారు.

**నూతన కమిటీ ఇదే..**

గౌరవ అధ్యక్షురాలుగా కోలే ఆశా బాయి, అధ్యక్షురాలుగా పద్మిని వాగ్మారే, ఉపాధ్యక్షులుగా బడాయి రుచిత, జి. గంగా శంకర్ ప్రధాన కార్యదర్శి ఎస్. శివ కుమార్, మరో తొమ్మిది మంది కమిటి సభ్యులతో కమిటిని ఎన్నుకున్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ టోర్నీకి విజయ్ విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు విజయ్ హై స్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా ఇటీవల వేల్పూర్ లో నిర్వహించిన అండర్ 14 జిల్లా స్థాయి టోర్నమెంట్ లో విజయ్ హై స్కూల్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించిన బాల బాలికల జట్లు మూడో స్థానం సాధించి బ్రాంజ్ మెడలను అందుకున్నారు. అయితే ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో శివదత్త, అక్షిత, హరిణి, ఆరాధ్య రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విజయ్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత క్రీడాకారులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## బిజెపి నుంచి రోషన్ లాల్ బోరా సస్పెండ్

**వెల్లడించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ నాయకుడు రోషన్ లాల్ బోరాను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి ఒక ప్రకటనలో వెల్లడించారు. తాజాగా జరిగిన పరిణామాల దృష్ట్యా పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించి పార్టీ ప్రతిష్టకు భంగకరంగా వ్యవహరిస్తున్నందుకు రోషన్ లాల్ బోరాను భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. రోషన్ లాల్ ప్రస్తుతం నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని కంటేశ్వర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు.

## ఎడపల్లిలో ఘనంగా సివి రామన్ జయంతి..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సర్ సివి రామన్ జయంతి సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు మీడియంలో విద్యార్థులకు మండలస్థాయి పోటీలు నిర్వహించారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయ ఆనంద్ రావు ఆధ్వర్యంలో ఎడపల్లి మండల స్థాయిలో ఆయా ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు,రంగోలి పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు విజయ ఆనంద్ రావు మాట్లాడుతూ...ప్రతి సంవత్సరము ఎడపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను విజ్ఞాన శాస్త్రంలో ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈ మేరకు ఎంఇఓ సాయిలు, పాఠశాల సిబ్బంది విజయ ఆనందరావును శాలువాలతో,పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు హన్మాండ్లు, ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్, ప్రశాంత్ రెడ్డి, పాఠశాలసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రం శివారులో ఓవ్యక్తికి తీవ్ర గాయలైన ఘటన చోటుచేసుకొంది. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన పల్లికొండ సాయిలు అనే వ్యక్తి గ్రామ శివారులోని పెద్దవాగు వద్దగల పెట్రోల్ బంక్ లో బైక్ లో పెట్రోల్ కోసం వెళ్ళి తిరిగి వస్తుండగా బోధన్ నుండి నిజామాబాదు వైపు వెళుతున్న మహారాష్ట్రకు చెందిన ఆర్టీసీ బస్సు బైకును ఢీ కొట్టింది. దీంతో సాయిలు బైక్ పై నుండి పడడంతో తలకు గాయాలై తీవ్ర రక్త స్రావం అయింది. దీంతో క్షతగాత్రున్ని స్థానికులు హుటా హుటిన నిజామాబాదులో ని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సాయిలు ప్రస్తుతం కోమాలో ఉన్నట్లు తెలిసింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

శుక్రవారం,
08-11-2024



## విద్యార్థుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**ప్రభుత్వ పాఠశాలకు అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని జయారం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషశ్రీ**

**జయ్యారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహాయంతో బెల్టులు, ఐడి కార్డులు పంపిణీ**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

ఉపాధ్యాయులు సమన్వంతో పనిచేసే, విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని ఏఏపిసి చైర్ పర్సన్ సైదమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉశాశ్రీ కోరారు. బుధవారం బుధవారం జయ్యారం ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పృధ్వీరాజ్ మిత్రులైన, సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రశాంత్ రూ,12,000 విలువగల బెల్టులను, శేషగిరిరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వెంకటేష్ రూ,10,000 వేల విలువ గల ఐడి కార్డులను సమకూర్చగా ఏఏపిసి చైర్ పర్సన్ సైదమ్మ, ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషాశ్రీ మాట్లాడుతూ.. జయ్యారం పాఠశాల అభివృద్ధికి, దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తేజోన్నత రెడ్డి, రామకృష్ణ, పృధ్వీరాజ్, ఉపేందర్, ఫిరోజ్ ఖాన్, రమాదేవి, శ్రీనివాస్, సునీత, మంజుల, శ్రీనివాస్, పృధ్వీరాజ్, కృష్ణ, పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:

రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు కాంగ్రెస్ ప్రజా పాలనలో నాణ్యమైన పౌష్టికాహారం అందనుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి తెలిపారు. విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచిన సందర్భంగా జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే వినోద్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిని మరిపించేలా బలవర్ధకమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించేందుకు కొత్త డైట్ ని సిద్ధం చేసిందన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను గత ప్రభుత్వం అరకొరగా పెంచి, నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని తెలిపారు. యూనివర్సిటీలకు విసి ల




నియామకంతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే దిశగా నూతనంగా యూనివర్సిటీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అదేవిధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుల జాతరైన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రైతులు వరి కోతలతో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెన్నూరు ఏడిఏ బానోతు ప్రసాద్ సూచించారు. గురువారం ఆయన మండలంలోని సారంగపల్లి గ్రామంలోని రైతు పొలంలో రైతులతో సమావేశం అయి, పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి కోతల కోసం వినియోగించే హార్వెస్టర్ యంత్రంలో ఫ్యాన్ వేగం 18 ఆర్పీయం ఉండేలా చూసుకోవాలని,అప్పుడే తాలు,తప్ప లేని ధాన్యాన్ని పొందవచ్చునని,అదే విదంగా వరి సరిగా ఎండినప్పుడు మాత్రమే కోతలు చేపట్టాలని సూచించారు. వారి పంటను కోసిన అనంతరం ధాన్యంలో 14 నుంచి 17 శాతం కి మించకుండా చూసుకోవాలని సూచించారు. అదేవిదంగా పత్తిలో 8 నుంచి 12 శాతం మాత్రమే ఉండాలని,ఎక్కువ తేమ ఉన్న యెడల పట్టాలపై పత్తిని సరైన తేమ శాతం వచ్చువరకు ఆరబెట్టాలన్నారు. తేమ శాతం ఎంత తక్కువగా ఉంటే అంత మద్దతు ధరలో పెంపు ఉంటుందని రైతులకు సూచించారు. ఈసందర్భంగా రైతులకు వరి సన్న రకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ పై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతు గౌస్ సాగు చేసిన శ్రీరామ సీడ్స్ వారి ఉష వరి



రకాన్ని పరిశీలించి,పంట బాగుందని,గొలక,గింజలు బాగుండి, తాటాకు తెగులు తట్టుకుంటుందని,చౌడు భూముల్లో సైతం బాగా వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్యం తిరుపతి, శ్రీరామ సీడ్స్ ఆర్ఎం మహేందర్ రెడ్డి, సేల్స్ ఇంచార్జ్ మహేందర్, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా దిగజర్ల శ్రీనివాస్

**ఘనంగా సత్కరించిన మరిపెడ పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రానికి చెందిన దిగజర్ల శ్రీనివాస్ ఎంపిక అయ్యారు. మరిపెడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మరిపెడ పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు శ్రీనివాసుని ఘనంగా సత్కరించారు.గత అనంతరం విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్ద కాలంగా సంఘం అభ్యున్నతికి కృషి చేస్తూ పద్మశాలి ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న ఆయనకు రాష్ట్ర పద్మశాలి సంఘం స్టేట్ కమిటీలో స్థానం కల్పించింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎంపిక కు సహరించిన, రాష్ట్ర అధ్యక్షులు వల్లకంటి రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ, కోశాధికారి పెండెం రమేష్ లతో పాటు మహబూబాబాద్ జిల్లా, మరిపెడ పద్మశాలి ప్రతినిధులకు, కులస్తులకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఇకపై రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిపెడ పట్టణ పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సగం వేతనంతో సింగరేణి కార్మికుడు బతకేదెలా...?

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ప్రభుత్వాలకు సింగరేణి కార్మికుల ఓట్లు మాత్రమే కావాలని, వారి బతుకు భరోసా పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని కార్మికుల సగం వేతనం ఆదాయ పన్ను రూపంలో మినహాయిస్తే, సింగరేణి కార్మికులు ఎలా బతుకుతారని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ ప్రశ్నించారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐటి మినహాయింపునకై సింగరేణి కార్మికులు గత 20 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారని, ఇది కార్మికుని పోరాటం కాదని, కార్మికుని బతుకు కోసం ఆరాటం అని తెలిపారు. రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికులను సరిహద్దులో సైనికులతో పోల్చిన, ఆయన పదేండ్ల పాలనలో ఆదాయ పన్ను రద్దు చేయడంలో విఫలం అయ్యాడని, సింగరేణి ఆయనకు గుప్తనిధి లా అయిందని ఎద్దేవా చేశారు. కరోనా నుండి మొదలుకొని వరదలకు విరాళాలకు, మెడికల్ కళాశాలకు సింగరేణి డబ్బులేనని, 30 వేల విద్యుత్ బకాయిల సైతం



సింగరేణి భరించేలా చేసి, చివరికి సింగరేణి కార్మికులకు జీతాలు ఇచ్చుకోలేని పరిస్థితికి సింగరేణి తీసుకువచ్చారని విమర్శించారు. మృత్యు కుహరం లాంటి భూగర్భంలో పని చేస్తున్న కార్మికులకు ఐటి ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గెలిచిన సంఘాలు చేసిన వాగ్దానం మేరకు కోలిండియా మాదిరి కనీసం పెర్క్స్ పై ఐటి ని రద్దు చేయాలన్నారు. కార్మికులు వేతనంలో సగం డబ్బులు కోల్పోతూ, సర్వ నాశనమవుతున్న పట్టించుకోని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర నాయకుడు వెల్ది సుదర్శన్, నాయకులు సదానందం, థామస్, ముఖేష్, చొప్పరి రామస్వామి లు పాల్గొన్నారు.

## కార్డియాక్ స్టెంట్ ప్రక్రియలో టచ్ మరో అద్భుత విజయం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రి మరో అద్భుతమైన విజయాన్ని సాధించి, తన వైద్య సేవలలో మరో మైలురాయిని చేరుకుంది. ఇటీవల ఆసుపత్రిలోని నిపుణులైన కార్డియాలజిస్టులు ఇతర ఆసుపత్రులలో తిరస్కరించబడిన సంక్లిష్ట కార్డియాక్ స్టెంట్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. ఈసందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ టచ్ ఆసుపత్రిలోని డాక్టర్ రాజేష్ బుర్కుండే నేతృత్వంలోని కార్డియాలజిస్టుల బృందం, కేసు సంక్లిష్టత ఉన్నప్పటికీ, తమ నైపుణ్యంతో రోగి జీవితాన్ని రక్షించారు. ఈ విజయం, హై రిస్క్ కేసులను నిర్వహించడంలో ఆసుపత్రి నిబద్ధతను నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు. రోగి ఇప్పుడు కోలుకుంటున్నారని, త్వరలోనే ఆయన పూర్తిగా కోలు కుట్టారని తెలిపారు. టచ్ ఆసుపత్రి ఈ విజయం జిల్లా ప్రజలకు అందుబాటులో, సరసమైన, ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించాలనే ఆసుపత్రి లక్ష్యాన్ని బలపరుస్తుందని తెలిపారు. ఈసందర్భంగా రోగి తన ప్రాణాన్ని కాపాడినందుకు టచ్ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు దుకాణాల్లో చోరీ..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని రెండు దుకాణాల్లో బుధవారం రాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. రాందేవ్ కిరాణా తో పాటు లలిత పెయింట్స్ లో దొంగతనం జరిగింది. నలుగురు వ్యక్తులు ముసుగులు ధరించి చోరీకి పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పనితీరును పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని పాత బాన్సువాడ, టు బిహెచ్కె కాలనీలో గురువారం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పనితీరును పరిశీలించిన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం అధికారులు, సర్వే సిబ్బంది, ఇంటింటికి సర్వేలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కర్లు వేసి, కుటుంబ యజమాని పేరు, ఇంటి నంబరు, ఫోన్ నెంబర్ వివరాలు నమోదు చేసి వారి ఇంటికి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున్ రెడ్డి తోపాటు సర్వే సిబ్బంది, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

## టూరిజం శాఖకు భూమి కేటాయింపు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని నిజాంసాగర్ మండల కేంద్రంలోని అచ్చంపేట పరిధిలోని గోల్ బంగ్లా ప్రాంతంలో ఉన్న రెవెన్యూ శాఖాలకు చెందిన 12.5 ఎకరాల భూమిని టూరిజం కోసం కేటాయించారు. దీంతో గురువారం నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , నిజాంసాగర్ మండల తహసిల్దార్ బిక్షపతి, నీటిపారుదల శాఖ ఏ ఈ శివకుమార్, అధికారుల సమక్షంలో టూరిజం శాఖ అధికారులకు భూమికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని టూరిజం గా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం మరింతగానో అభివృద్ధి చెందుతుందని వారు ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, బంగ్లా ప్రవీణ్ కుమార్, గాండ్ల రమేష్, తదితరులు, ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని బోధన్ మెయిన్ రోడ్ జి ఆర్ ఆర్ ఏసీ గార్డెన్స్ లో



గురువారం నిర్వహించిన జొన్న శ్రీనివాస్ రెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, జొన్న శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు, తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-11-2024
6

# సీసీఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి**





**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:**
సిపిఐ ద్వారా మద్దతు ధరకే పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, క్వింటాల్ పత్తికి 7521 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తున్నందున రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని బెల్లంపల్లి నియోజకవర్గంలోని తాండూరు మండలం రేపల్లె వాడలోని శ్రీరామ జిన్నింగ్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా నిర్వహించే పత్తి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇద్దరు యువ పత్తి రైతులైన ప్రసాద్, రాము లను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, రైతులు పత్తి కొనుగోలు కేంద్రానికి తేమ తక్కువగా ఉండి, చెత్తాచెదారం లేని, నాణ్యత గల పత్తిని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులు దళారులకు పత్తిని విక్రయించి, మోసపోవద్దన్నారు. పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రకాల చర్యలు తీసుకున్నారని తెలిపారు. అదేవిధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వడ్లు, పత్తి కొనుగోల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాబుద్దీన్, సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లు యాజమాన్యం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మైలారంలో వైభవంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు


**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో గురువారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామీణ ప్రాంత మొదలుకొని, పట్టణాల వరకు అమ్మవారి దయ ఉండాలని ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణాల్లో అమ్మవారి ఆలయాలు నిర్మించుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో పెద్దమ్మ తల్లి, బొరడి పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, రేణుక ఎల్లమ్మ, మత్తడి పోచమ్మ, ఈ గ్రామ దేవతలను గ్రామాలలో ప్రతిష్టాపన చేసి నిత్యం పూజలు పునస్కారాలతో అమ్మవారికి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ముఖ్యంగా శుక్రవారం నాడు ఈ గ్రామ దేవతలకు పూజిస్తే మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు మూడు రోజుల నుంచి ఆలయంలో యజ్ఞాలు, హెూమాలు, ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మైలారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమాలు కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. బాన్సువాడ గాయత్రి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సుదర్శన దండి స్వామీజీ కాశి వారి ప్రత్యేక పర్యవేక్షణలో వేద పండితులు ప్రత్యూష శర్మ, కే. శ్రీనివాస్ శర్మ, ప్రభాకర్ శర్మ, పాండురంగ శర్మ, పంతుల మం త్రో చరణాల నడుమ కార్యక్రమాలుకొనసాగుతున్నాయి. గురువారం ఉదయం నాలుగు గంటల 16 నిమిషాలకు బ్రహ్మ ముహూర్తం లో అమ్మవారి యంత్ర ప్రతిష్ట, మూర్తి ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో పాటు



చుట్టుపక్కల మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు**




**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
చింతకాని మండలం నాగులవంచలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులతో పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి.రూ. 8 కోట్ల 90 లక్షల వ్యయంతో చేపట్టిన బీ.టీ. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన చేసారు. గురువారం ఉప ముఖ్యమంత్రి చింతకాని మండలంలో పర్యటించి సి.ఆర్.ఆర్. నిధులు అంచనా వ్యయం 5 కోట్ల 40 లక్షల నిధులతో చేపట్టిన నాగులవంచ తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలచెరువు బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, నాగులవంచ నుండి తిమ్మినేనిపాలెం తిర్లాపురం క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు పనులకు నాగులవంచ వద్ద శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టి, అగ్రిమెంట్ సమయం లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గప్రసాద్, తాసిల్దార్ కూరపాటి అనంతరాజు ,ఎండిఓ రామయ్య, చింతకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, మడుపల్లి భాస్కర్, గ్రామ పెద్దలు సిలివేరి సైదులు, ఆలస్యం బసవయ్య , నన్నక నాగేశ్వరరావు ,నన్నక అప్పారావు ,అంబటి లచ్చయ్య ,కొమ్మినేని అప్పారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు ,తన్నీరు వెంకటేశ్వరరావు , విద్యుత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# భట్టి విక్రమార్క మల్లును కలిసిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**
గురువారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చిన అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి. కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, చింతకాని తాసిల్దార్ కూరపాటి అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

# బండారు విద్యాసాగర్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న పిఆర్టియు



**టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం**
బండారు విద్యాసాగర్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు వైవి, ప్రధానోపాధ్యాయులు రమేష్, రిటైర్డ్ ఎంఈఓ శ్రీ దామోదర్ రెడ్డి, మాజీ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,నల్లజాల పుల్లయ్య, శ్రీ వెంకటేశ్వరరావు, లింగం సతీష్, వంకాయలపాటి సత్యం, సాధు లక్ష్మణ్ రావు, శ్రీ చంద్ర రవికుమార్, నాగులవంచ, జానకిపురం గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు.

## పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**పాల్గొన్న నస్రుల్లాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు**



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండల్ మైలారం గ్రామంలో గురువారం నిర్వహించిన పెద్దమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్టాపన కార్య క్రామంలో పాల్గొన్న మాజీ సొసైటీ చైర్మన్ మైలారం భాస్కార్ రెడ్డి, మండల అధ్యక్షులు నందు పటేల్ , సర్పంచ్అరిగేయ్యాయిలు ,నరేష్,సాయగౌడ్ ,నరేందర్గౌడ్,రాములు,గంగారాం, నరేష్ పటేల్, ధర్మయ్య, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డా.జంగం గంగాధర్



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**
బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని 14వ వార్డులో గురువారం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ భాగస్వాములయ్యారు సంబంధిత అధికారులు నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు వేసి, కుటుంబ యజమాని పేరు, ఇంటి నంబరు, ఫోన్ నెంబరు, వివరాలు నమోదు చేసి వారి ఇంటికి స్టిక్కర్లు అతికించారు . ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ నందకిషోర్ గుప్తా తో పాటు షాది ఖానా చైర్మన్ అబ్దుల్ వహాబ్, కాలనీవాసులు ఆంజనేయ చారి, గుడిపల్లి శేఖర్, సర్వే సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

**17వ వార్డులో..**

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో గల, 17,,వార్డులో గల బండ గల్లి లో గురువారం ఉదయం ఎన్యుమరేటర్ తో కలిసి షేక్ అఫ్రోజ్ కులగన సర్వే స్టిక్కర్స్ డోర్ టు డోర్ అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోయిన్, విట్టల్, నిజాం సాబ్, గంగారాం, తురాబ్ సాబ్, సత్యం అంజి, మంగలి ప్రసాద్, పాల్గొనడం జరిగింది.

## కుటుంబ సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీవో

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



నాగులవంచ గ్రామపంచాయతీ చింతకాని మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవోరామయ్య.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బూదే చిరంజీవి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వసంతని కలిసిన మాజీ జెడ్పిటిసి సభ్యులు

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ని వారి నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసి సభ్యులు పర్చగాని తిరుపతి కిషోర్, పర్చగాని వెంకటేశ్వరరావు.



## విద్యాసాగర్ చిత్రపటానికి నివాళి

**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ ఉన్నత పాఠశాలలో పని చేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా రిటైర్ అయిన బండారు విద్యాసాగర్ చిత్రపటానికి గ్రామపెద్దలునివాళులర్పించినారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటిశాంతయ్య, వంకాయలపాటి సత్యనారాయణ, సామినేని అప్పారావు, తన్నీరు పాపయ్య,పాము ఏసు, కొమ్మినేని అప్పారావు, నంజాల పుల్లయ్య, నంజాల వీరయ్య, నన్నక అప్పారావు, ఆలస్యం కృష్ణమూర్తి, రౌతు అప్పారావు, సైకం పూర్ణచందర్ రాజు, నారపోగు ఏసోబు తదితరులు నివాళులర్పించినారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-11-2024


## సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఒక ధిక్సూచిలా మారుతుంది..

### కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురేష్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి ఇంటికి వెళ్లి కుటుంబ సర్వే స్టిక్కర్లు అంటించి 9 వ తేది నుండి కుటుంబ సభ్యుల వివరాలను తీసుకుంటాము అని గ్రామ ప్రజలకు అధికారులు తెలియచేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే దేశానికి ఒక దిక్సూచిలా మారుతుంది అని సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి ,రాజకీయ అవకాశాలు మెరుగు పర్చాలనేదే సమగ్ర కుటుంబ సర్వే అని అన్నారు. సర్వే చేస్తున్న అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించి వివరాలు తెలియచేసి సమగ్ర కుటుంబ సర్వే ను విజయవంతం చేయాలి అని సురేష్ యాదవ్ కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవికాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకంభావి తండకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు రాము,నాజీ తృతీయ పుత్రుడు కరంతోతు రవి, మనీషా, వివాహానికి స్థానిక వెంకంభావి తండా మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. పాను గోతుపాండురంగ నాయక్ కుటుంబ సభ్యులు వీరి వివాహానికి 100 కిలోల బియ్యం వివాహ సందర్భంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కరం టోతు రాము, కరంటో తునాజీ ,కరం టోతు రాజు, లలిత,కరంటోతు లక్ష్మణ్, కరంటో తు రవి, గ్రామ నాయకులు కరం టో తుమోత్య, కోర్ర శ్రీను ,రఘు,దాస్య, తరుణ్ ,ఆకాష్ రాజ్, శోభ, చంటి,రవి, దేవజా, కిరణ్, శ్రీకాంత్, లోకేష్, జీవన్, చింటు, రాంరెడ్డి, రాజు, భోజ్యా, కృష్ణ, కిట్టి,గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆటం బాంబులే పేలుతాయి..

(మొదటి పేజీ తరువాయి)..

87 వేల ఇండ్లు మాత్రమే నిర్మించారని, మిగిలిన 65 వేల ఇల్లు మొండి గోడలతో అసంపూర్తిగా నిర్మాణం చేశారని, వాటిని ఇందిరమ్మ ప్రభుత్వం తర్వాత నిర్మించి, అర్హులకు అంద జేయడం జరిగిందన్నారు. 20 లక్షల గృహాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని, అందులో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి, నిష్పక్షపాతంగా పారదర్శకంగా గ్రామసభల ద్వారా అర్హులకు అందజేస్తామన్నారు. సన్న రకం వడ్లకు రైతులకు క్వింటాలుకు రూ.500 రూపాయలు చొప్పున ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. త్వరలో ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డులు అందజేస్తామని, ప్రభుత్వ ప్రతి సంక్షేమ ఫలాలు ఆ కార్డు ఆధారంగానే అందజేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నను, ఇచ్చిన హామీల్లో కొన్నిటిని అమలు చేశామని, మిగిలిన వాటిని కూడా తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక వర్ధన్నపేట శాసనసభ్యులు కోరిన విధంగా చెరువు బండ్, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది ఔట్ పేషెంట్ వస్తారని, కోరిన మేరకు హాస్పిటల్ అభివృద్ధికి కూడా నిధులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా నియమింపబడిన వర్ధన్నపెట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులకు ప్రమాణస్వీ కారం చేయించి మంత్రి, ఎమ్మెల్యేలు వారిని సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడు తూ...రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఆసరాగా ఉంటూ ఉద్యోగాలు కల్పించడం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను 40 శాతం



పెంచామన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అధిక తండాలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించి, అర్హులైన లబ్ధిదారులకు అందిస్తామన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ...తాను డాక్టర్గా పనిచేసిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు 200 మంది అవుట్ పేషెంట్ వస్తారని, 24 గంటలు ఆసుపత్రి పని చేసేలా అభివృద్ధి చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ... అమృత్ 2.0 పథకం అభివృద్ధి పనుల ద్వారా నగరానికి మంచినీటి సమస్య తీరుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్న మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయడంతో ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మంత్రి పొంగులేటి విశేష కృషి కారణంగా త్వరలో ఎయిర్ పోర్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని



అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, నీటిపారుదల, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎం మూసీ యాత్ర

(మొదటి పేజీ తరువాయి)..

భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించారు. పాదయాత్ర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రైతులతో నేరుగా సిఎం రేవంత్ రెడ్డి చర్చించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

### యాదాద్రికి సిఎం

రేవంత్ రెడ్డి సిఎం హెూదాలో రెండోసారి యాదగిరిగుట్ట క్షేత్రానికి రానున్నారు. మొదటగా మార్చి 11వ తేదీన యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం రోజున క్షేత్రాన్ని మంత్రులతో కలిసి దర్శించారు. తిరిగి తన జన్మదిన సందర్భంగా ఈనెల 8వ తేదీన యాదగిరిగుట్ట క్షేత్రాన్ని సందర్శించనున్నారు. సిఎం హెూదాలో ఆయన మొదటిసారి పుట్టినరోజు జరుపుకుంటున్నారు.

### పాదయాత్ర పనులను పరిశీలించిన మంత్రులు

సిఎం రేవంత్ రెడ్డి చేపట్టబోయే మూసీ పాదయాత్ర ఏర్పాట్లను మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో ఉన్న మూసీ నది రానురాను మురికి కూపంగా మారిపోయిందని, గడచిన 42 సంవత్సరాలుగా ఎన్నో ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం తనకుందని, మూసీ ప్రక్షాళనకు అన్ని ప్రభుత్వాలు ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇది సాహసోపేతమైన చర్య అని అన్నారు. సాగునీటితో పాటు, తాగునీరు అందించడమే కాకుండా, మూసీ పరివాహక ప్రాంతంలోని లక్షలాది పేద ప్రజల జీవన పరిస్థితులను మార్చేందుకు తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపట్టనున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇది కష్టమైనప్పటికీ, ఇబ్బంది అయినప్పటికి ఖచ్చితంగా మూసీ నదిని ప్రక్షాళన చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన జన్మదినం రోజు మూసి పాదయాత్ర చేపట్టనున్నారని, అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు మూసినది లక్షలాది మందికి సాగు, తాగునీరు ఇచ్చిందని, అలాంటిది మూసీ వెంట నడవలేని పరిస్థితి ఉందని, దుర్గంధంతో ఉన్న మూసీ నదిని శుద్ధీకరణ తర్వాత సాగునీటిని, తాగునీటిని అందించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.

# ప్రజల అవసరాలు అనుగుణంగా రోడ్ల విస్తరణ

### రోడ్డు విస్తరణ, పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆప్ వార్త - బోనకల్

ప్రజల అవసరాల మేరకు, పెరుగుతున్న ట్రాఫిక్ కు అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బోనకల్ మండల కేంద్రంలో పర్యటించి బోనకల్ నుండి ఆళ్లపాడు రోడ్డు వరకు ఎస్టీ.ఎస్.డి.ఎఫ్. నిధులు 15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్టపరుచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎక్కువ కాలం, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా నాణ్యతగా రోడ్డు పనులు చేపట్టాలని, ప్రజల అవసరాలకు తగ్గట్లుగా, పెరుగుతున్న ట్రాఫిక్కు అనుగుణంగా జిల్లాలో రోడ్ల నిర్మాణం, వెడల్పు, పటిష్టపరిచే కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, టీపీసీసీ మెంబర్ పైడిపల్లి కిషోర్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోచారంలో గ్రామదేవతలకు పూజా సామాగ్రి వితరణ




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామదేవతల దూపదీపాల కోసం ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలోని ధాన ధర్మ సమర్పణలో మోక్ష ధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో దూపదీపాలకు పూజా సామాగ్రిని అందజేశారు. ఈ మేరకు గురువారం స్థానిక రామాలయం వద్ద 13గ్రామ దేవతల ఆలయాల నిర్వాహకులకు మోక్ష ధర్మ ట్రస్ట్ అధ్యక్షులు కమ్మరి నరేష్ దూపదీపాలకు పూజా సామాగ్రిని అందచేశారు. ఆలయాల అభివృద్ధికి, మనుగడకు మోక్ష ధర్మ పనిచేస్తుందని మోక్ష ధర్మ ట్రస్ట్ అధ్యక్షులు కమ్మరి నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు,వీడిసి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



టైమ్స్ఆఫ్ వార్త వర్ధన్నపేట:

జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ మురళీధర్ అదేశానుసారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ వర్ధన్నపేట పరిధిలోని రాయపర్తి మండలంలోని జయరాం తండ, సుభాష్ తండ, జైతురాం తండ గ్రామ పరిసరాలలోనీ నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించామని ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఈ దాడులలో మూడు కేసులు నమోదుచేసి, 10 లీటర్ల నాటు సారాయి స్వాధీన పరచుకుని, 850 లీటర్ల బెల్లం పానకం ధ్వంసము చేశామన్నారు. ఈ దాడులలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ సరిత, టీ.వెంకటేష్, పి.రమేష్ బాబు, వంశి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎస్సి వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

### ఎం.ఆర్.పీ.ఎస్. జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంఎంఆర్ గార్డెన్లో ఎంఆర్పిఎస్ మండల కమిటీ సమావేశం జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు మంద కుమార్ మాదిగ, మ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బుర్ర, బోర్ర బిక్షపతి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ జరిగెంత వరకు, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఆపివేసి వర్గీకరణను త్వరగా అమలుపరచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సూరన్న, మున్నూరు కాపు ఎంఎస్పి జాతీయ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ, ఎంఎస్పి జాతీయ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, వర్ధన్నపేట మండల కమిటీ ఎర్ర సంతోష్ మాదిగ, వర్ధన్నపేట మండల అధ్యక్షులు సీనపెల్లి రాజు మాదిగ, అధికార ప్రతినిధి వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రభాకర్ మాదిగ, మండల ఉపాధ్యక్షులు చాడా కరుణాకర్ మాదిగ, మండల కార్యదర్శి బడితపురం ఉదయ్ మాదిగ, ఎంఎస్పి మండల కమిటీ ముత్యాల మల్లేశం మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు బిర్రు బిక్షపతి మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట అధికార ప్రతినిధి మాదిగ యువసేన కమిటీ మైదం రంజిత్ మాదిగ, వర్ధన్నపేట మండల అధ్యక్షులు గడ్డం కుమార్ స్వామి మాదిగ, వర్ధన్నపేట మండల అధికార ప్రతినిధి ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షులు బిర్రు రమేష్ మాదిగ లను నూతన కమిటీలుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుగా భాస్కుల రాజు మాదిగ, రడపాక భారత్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా నరుకుడు వెంకటయ్య

### మంత్రి పొంగులేటి సమక్షంలో ప్రమాణ స్వీకారం...

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన నరుకుడు వెంకటయ్య ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, పౌర సమాచార శాఖల మంత్రి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారద, ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ల సమక్షంలో మార్కెట్ నూతన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేపించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులకు మంత్రి పొంగులేటి పుష్పగుచ్చం అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

